క్లుప్తంగా

యువకుడి బలవన్మరణం

పుట్టపర్తి అర్బన్: తరచూ అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఓ యువకుడు జీవితంపై విరక్తితో ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన మేరకు... పుట్టపర్తి మండలం పెడపల్లికి చెందిన కంసల నాగేంద్రాచారి, పద్మావతి దంపతులకు కుమారుడు సంతోష్‌కుమార్(21), ఓ కుమార్తె ఉన్నారు. కుమార్తెకు వివాహం చేసి అత్తారింటికి పంపారు. సంతోష్ కార్పెంటరీ పనులతో కుటుంబానికి అండగా నిలిచాడు. అప్పుడప్పుడు కడుపునొప్పితో బాధపడుతుండే సంతోష్.... ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో చికిత్స చేయించుకోలేక మదనపడుతుండేవాడు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం తల్లి అనంతపురానికి వెళ్లింది. మంగళవారం ఉదయం కూలి పనిపై తండ్రి పక్క గ్రామానికి వెళ్లాడు. ఆ సమయంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న సంతోష్‌కుమార్... కడుపునొప్పి తాళలేక ఇంటి పైకప్పుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మధ్యాహ్నం సంతోష్ అవ్వ అక్కడకు చేరుకుని తలుపు తోసి చూడడంతో విగతజీవిగా వేలాడుతున్న మనవడు కనిపించడంతో కేకలు వేసి చుట్టుపక్కల వారిని అప్రమత్తం చేసింది. ఎస్ఐ ప్రసాద్ అక్కడకు చేరుకుని పరిశీలించి, కేసు నమోదు చేశారు.

మందలించారని ఇంటి నుంచి విద్యార్థి ఉడాయింపు

ధర్మవరం అర్బన్: కాలేజీకి డుమ్మా కొట్టి చక్కర్లు కొడుతున్న ఓ విద్యార్థిని పోలీసులు గుర్తించి సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. వివరాలు... కనగానపల్లి గ్రామానికి చెందిన ఓబులేసు కుమారుడు గుజ్జల మహేష్ ధర్మవరంలోని ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ క్రమంలో తరచూ కళాశాలకు డుమ్మా కొడుతుండడం గమనించిన తండ్రి మంగళవారం తీవ్ర స్థాయిలో మందలించాడు. సక్రమంగా కాలేజీకి వెళ్లి చదువుకుని బాగుపడాలని హితవు పలికాడు. ఈ అంశం నచ్చని మహేష్ కాలేజీకి వెళుతున్న ఇంట్లో చెప్పి ధర్మవరానికి చేరుకున్నాడు. అయితే కాలేజీకి వెళ్లకుండా పట్టణంలోని వీధుల్లో చక్కర్లు కొడుతూ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాడు. విద్యార్థి ప్రవర్తన అనుమానాస్పదంగా కనిపించడంతో రైల్వే పోలీసులు గుర్తించి ఆరా తీశారు. ఇంటి నుంచి వచ్చేసినట్లు తెలపడంతో తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి రప్పించుకున్నారు. విద్యార్థికి కౌన్సెలింగ్ ఇచ్చి బుద్ధిగా చదువుకోవాలంటూ తల్లిదండ్రులకు అప్పగించారు.

ప్రతి ఇంటికీ పథకాలు

ధర్మవరం: ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించామని మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి తెలిపారు. 29వ వార్డులో మంగళవారం 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, వార్డు సచివాలయాల కన్వీనర్ చందమూరి నారాయణరెడ్డి, పట్టణాధ్యక్షుడు బాలిరెడ్డి హాజరయ్యారు. వైఎస్సార్‌సీపీ పాలనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మాసపల్లి సాయికుమార్, గోరకాటి పురుషోత్తంరెడ్డి, మేడాపురం వెంకటేష్, రమాదేవి, వార్డు ఇన్‌చార్జ్‌లు రాయపాటి రామకృష్ణ, చాంద్‌బాషా, తోపుదుర్తి వెంకట్రాముడు, నాయకులు ఉన్నారు.

నైపుణ్యాలు వెలికితీసేందుకే 'ఆడుదాం ఆంధ్రా'


మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి


కదిరిలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి


ధర్మవరంలో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

కదిరి అర్బన్: గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసేందుకు 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమం ప్రభుత్వం చేపడుతోందని ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో క్రీడా సంబరాలు ప్రారంభమయ్యాయని చెప్పారు. 34 లక్షల మంది క్రీడాకారులు పాల్గొంటున్నారన్నారు. దాదాపు 15,004 గ్రామ సచివాలయాల్లో ప్రారంభమై వారం రోజుల పాటు జరుగుతాయన్నారు. గ్రామీణ క్రీడాకారులు ప్రతిభను ప్రపంచానికి చాటాలనే ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్ కార్యక్రమం తీసుకువచ్చారన్నారు. జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమం దేశంలోనే అతిపెద్ద క్రీడా సంబరమని పేర్కొన్నారు. అనంతరం ఒలింపిక్స్ హాకీ ప్లేయర్ రజనీ, అంతర్జాతీయ బాస్కెట్ బాల్ క్రీడాకారుడు శ్రీకాంత్ మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్డీఓ సన్నీ వంశీక్రిష్ణ, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి ఉదయ్‌భాస్కర్, ఎంపీపీ అమరనాథ్ రెడ్డి, జెడ్పీటీసీ రాధాబాయ్, కమిషనర్ శ్రీహరి బాబు, తహసీల్దార్ సునీత, నాయకులు పరికి సాధిక్, ప్రణీత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువత రాణించాలి

తలుపుల: యువత క్రీడా రంగంలో కూడా రాణించాలనే సంకల్పంతో ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్రా'కు శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే సిద్దారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని డిప్పల చేలో క్రీడా పోటీలను ఎంపీడీఓ కిరణ్‌మోహన్‌రావు, తహసీల్దార్ శ్రీధర్ ఆధ్వర్యంలో ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కన్వీనర్ పయాజ్ అహమ్మద్, ఎంపీపీ రఫినాయక్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కులశేకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు సూర్యనారాయణరెడ్డి, పురుషోత్తంరెడ్డి, సేవాదళ్ జోనల్ ఇన్‌చార్జి డీకేబాబు, జేసీఎస్ కన్వీనర్ టోపీరమణ, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

పుట్టపర్తి రూరల్: క్రీడల్లో మానసికోల్లాసం కలుగుతుందని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి జడ్పీ హైస్కూల్లో 'ఆడుదాం ఆంధ్రా'లో భాగంగా క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల కోసం రూ. కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. టీవీలు, సెల్ ఫోన్లకు బానిసలు కాకుండా విద్యార్థులను, యువకులను క్రీడల పట్ల ఆసక్తి చూపేలా సీఎం జగన్ ప్రోత్సహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ భాగ్యరేఖ, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు ఆవుటాల రమణారెడ్డి, పుడా చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబులుపతి, వైస్ చైర్మన్ తిప్పన్న, మున్సిపల్ కమిషనర్ రాంభూపాల్ రెడ్డి, తహసీల్దార్ నవీన్ కుమార్, సచివాలయ కన్వీనర్ సూర్య గౌడ్, కౌన్సిలర్ చెరువు భాస్కర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ నారాయణరెడ్డి, అర్బన్ కన్వీనర్ బీడుపల్లి రంగారెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శి సాయి లీల, నాయకులు తదితరులు పాల్గొన్నారు

అమడగూరు: మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ప్రారంభించారు. శీతిరెడ్డిపల్లి సమీపంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో, జేకేపల్లిలో, కొట్టువారిపల్లిలో పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ మునెప్ప, తహసీల్దార్ వెంకటరెడ్డి, కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, జెడ్పీటీసీ భర్త శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఓడీచెరువు: మండల కేంద్రంలోని వైఎస్సార్ సర్కిల్‌లోని ఆటస్థలంలో ఆటల పోటీలను ఎంపీపీ పర్వీన్ భాను ప్రారంభించారు. క్రీడాకారులకు కిట్లు పంపిణీ చేశారు. మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస రెడ్డి, జెడ్పీటీసీ కుర్లి దామోదర్ రెడ్డి, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి, బూత్ లెవెల్ మేనేజర్ గోవర్ధన్ రెడ్డి, సర్పంచు గోవిందు, సీనియర్ నాయకులు చెన్నారెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ: సంకేపల్లి సచివాలయ పరిధిలో, ముదిగుబ్బ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలను ఎంపీపీ ఆదినారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సీపీ నారాయణరెడ్డి, సర్పంచ్ ప్రసన్నలక్ష్మి, వేణుగోపాల్, నాయకులు చంద్రాయుడు, వెంకటేశ్వర్‌రెడ్డి, భాస్కర్ రామక్రిష్ణ తదితరులున్నారు.

క్రీడా స్ఫూర్తి పెంచేలా ఆడుదాం..ఆంధ్ర

చెన్నేకొత్తపల్లి: యువతలో క్రీడా స్ఫూర్తి పెంచేలా ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్ర' పోటీలు నిర్వహిస్తోందని ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ గోవింద రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో వారు మంగళవారం పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ షాబుద్దీన్, ఎంపీడీఓ గంగావతి, సర్పంచ్ ధనశ్రీ, వైఎస్సార్ మండల కన్వీనర్ నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా..

కనగానపల్లి: మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పోటీలను ప్రారంభించారు. మండల కేంద్రంలో ఎంపీపీ భాగ్యమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు మారుతీ ప్రసాద్ ఆధ్వర్యంలో పోటీలు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అలివేలమ్మ, ఎంఈఓలు అరుణమ్మ, శ్రీదేవి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, డైరెక్టర్ ప్రభాకర్, నాయకులు నాగముని, భాస్కర్, ఆశోక్, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, సర్పంచులు ఓబిరెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

రామగిరిలో..

రామగిరి: మండల వ్యాప్తంగా పేరూరు, ఎంసీపల్లి, నసనకోట, రామగిరి, కుంటిమద్ది, గంతిమర్రి గ్రామాల్లోని పాఠశాలల్లో ఆడుదాం...ఆంధ్రా కార్యక్రమాన్ని తహసీల్దార్ నారాయణస్వామి, ఎంపీడీఓ ఫజిల్‌బాషా, ఎంపీపీ మీనుగ నాగమ్మ, జెడ్పీటీసీ నాగార్జున, మండల కన్వీనర్ కర్రా హనుమంతరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్: ధర్మవరం మండల పరిధిలోని రావులచెరువు, ధర్మపురి, దర్శనమల పంచాయతీల్లో మంగళవారం 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమం ప్రారంభమైంది. క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్ ఆటలను ఆడించారు. స్పెషలాఫీసర్ అనీల్ కుమార్‌రెడ్డి, సర్పంచ్‌లు గోపాల్‌రెడ్డి, హేమావతి పాల్గొన్నారు.

అట్టహాసంగా ప్రారంభం

తనకల్లు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆడుదాం-ఆంధ్రా క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ రామ్‌దేశాయ్ పోటీలను ప్రారంభించారు. మల్లిరెడ్డిపల్లి గ్రామ సచివాలయం పరిధిలో జరిగిన క్రికెట్ పోటీలో గెలుపొందిన జీ. ఎర్రగుంటపల్లి జట్టుకు సర్పంచ్ శైలజ రూ. 5,116ను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బాల్‌రెడ్డి, హేమశేఖర్‌రెడ్డి, బీఎస్ నిజాం, కార్యదర్శులు, వలంటీర్లు పాల్గొన్నారు.

పుట్టపర్తి: బుక్కపట్నం బాలుర ఉన్నత పాఠశాలలో 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలను ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ సర్పంచ్ నాగలక్ష్మి ప్రారంభించారు. హెచ్ఎం జగదీశ్వర్, పీడీ నాగరాజు, పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

నల్లచెరువు: తాటిచర్ల బ్రదర్స్ మైదానంలో క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఎంపీపీ రమణా రెడ్డి, మండల కన్వీనర్ బట్టీ హైదర్‌వలి, వైఎస్సార్ సీపీ నాయకుడు పాల్యం సుధాకర్, సర్పంచ్ పంచరత్నమ్మ, ఎంపీటీసీలు సుమియా, లక్ష్మీదేవి, భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎంపీడీఓ శకుంతల, తహసీల్దార్ రవికుమార్, ఎంఈఓ తిరుపాల్ నాయక్, వైస్ ఎంపీపీ నారాయణ స్వామి, డైరెక్టర్ ఆదిమూర్తి, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్, సచివాలయ కన్వీనర్ డాక్టర్ శంకర్, సానే హరినాథ్‌రెడ్డి, గోవిందురెడ్డి, నాసు నరసింహులు ఉన్నారు.

గాండ్లపెంట: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఎంపీడీఓ రామానాయక్, ఎంఈఓలు క్రిష్ణానాయక్, శ్రీనివాసులు, సర్పంచ్ రహంతుల్లా, ఎంపీపీ తాతం జగన్మోహన్, కన్వీనర్ గజ్జలరవీంద్రారెడ్డి, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, బీసీ కన్వీనర్ నరసింహగౌడ్, పేరెంట్స్ కమిటీ చైర్మన్లు హరిప్రసాద్‌రెడ్డి, మైనుద్దీన్, నాయకులు ప్రతాపరెడ్డి, ఇక్బాల్, నరసింహులు,సిద్దారెడ్డి, లోకేశ్వరరెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

తాడిమర్రి: మండలంలోని చిల్లవారిపల్లిలో మంగళవారం సర్పంచ్ పిట్టు పెద్దశివారెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ మల్లప్పగారి మాధవరెడ్డి, సచివాలయ సిబ్బందితో కలసి క్రీడా పోటీలను గ్రామీణ ఎంఈఓ-2 వెంకటేష్ ప్రారంభించారు. విజేతలకు క్రికెట్ కిట్టు పంపిణీ చేశారు. నాయకులు గంగిరెడ్డి నారాయణరెడ్డి, పిట్టు పరమేశ్వర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, వెంకటశివ తదితరులు పాల్గొన్నారు.

ఎన్పీకుంట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఎంపీపీ రాము క్రికెట్ పోటీలను ప్రారంభించారు. 5 క్రీడా పోటీలకు సంబంధించి 220 టీములు పాల్గొంటున్నాయన్నారు. ఎంపీడీఓ ఆదినారాయణ, వైస్ ఎంపీపీ కేశవ రెడ్డి, సర్పంచ్ ఆంజినమ్మ, కోఆప్షన్ సభ్యుడు సుబహాన్, తహసీల్దార్ నరేంద్రకుమార్, వాటర్‌షెడ్ చైర్మన్ బయారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, షామీర్‌బాషా, అస్లాం పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ భాగస్వాములవుదాం

బత్తలపల్లి: 'ఆడుదాం-ఆంధ్రా' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేద్దామని ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని 11 గ్రామ సచివాలయాల పరిధిలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు హాజరై పోటీలను ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్రా'తో క్రీడాభివృద్ధి

ధర్మవరం: 'ఆడుదాం ఆంధ్రా'తో క్రీడాభివృద్ధి జరుగుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి తెలిపారు. పట్టణంలోని బీఎస్ఆర్ మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మంగళవారం వాలీబాల్ పోటీలను మున్సిపల్ కమిషనర్ బండిశేషన్న, ఎంఈఓ గోపాల్ నాయక్, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ భాగ్యలక్ష్మితో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ నెల 26 నుంచి ఫిబ్రవరి 10 వరకు 47రోజులపాటు క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ డబుల్స్ పోటీలు నిర్వహించనున్నామని తెలిపారు. నియోజకవర్గస్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలలో పోటీలు ఉంటాయని వివరించారు. ప్రతిభ చూపిన క్రీడాకారులకు నగదు, ప్రోత్సాహక బహుమతులు ఉంటాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డి, కౌన్సిలర్లు శారద, జిలాన్‌భాష, నాగరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు భాస్కర్‌రెడ్డి, పీఈటీలు లక్ష్మినారాయణ, లక్ష్మీపతి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


ఎన్పీకుంటలో పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం


బత్తలపల్లిలో క్రీడాకారులకు సామగ్రి పంపిణీ


ముదిగుబ్బ: మాట్లాడుతున్న ఎంపీపీ ఆదినారాయణ


క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు


రామగిరి మండలం గరిమేకలపల్లిలో..


తనకల్లులో..


గాండ్లపెంటలో..


బుక్కపట్నంలో పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరిస్తాం

- ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి

పుట్టపర్తి: జిల్లా సమగ్ర శిక్ష ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. డిమాండ్ల సాధనకు ఆందోళన చేపట్టిన సమగ్ర శిక్ష జేఏసీ నాయకులు ఓబిరెడ్డి, రామన్న తదితరులు మంగళవారం పుట్టపర్తిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేతో చర్చలు జరిపారు. అనంతరం ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఓఎస్డీ దశరథరామిరెడ్డితో ఫోన్‌లో మాట్లాడించారు. రెండు రోజుల్లో విద్యాశాఖ మంత్రితో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ టీఎఫ్ నేత రమణారెడ్డి, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


జేఏసీ నేతలతో చర్చిస్తున్న ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి (చిత్రంలో) ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధరరెడ్డి

ఎస్పీని కలసిన ఎమ్మెల్సీ

పుట్టపర్తి టౌన్: జిల్లా ఎస్పీ మాధవరెడ్డిని మంగళవారం ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన వెంట వైఎస్సార్ టీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి రమణారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, యధు, రామ్మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, పుల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

వైభవంగా శ్రీగిరి రథోత్సవం

పుట్టపర్తి రూరల్: పౌర్ణమిని పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం సత్యసాయి శ్రీగిరి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. సుందరంగా అలంకరించిన రథంపై సత్యసాయి చిత్రపటాన్ని ఉంచి ప్రశాంతి నిలయం ముఖ ద్వారం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథాన్ని లాగుతూ ఊరేగింపుగా విద్యాగిరి, గోకులం, ఎనుములపల్లి, గణేష్ కూడలి, పెట్రోల్‌బంక్, చింతతోపు, గోవిందయ్యపేట, పెద్దబజార్ మీదుగా తిరిగి ప్రశాంతి నిలయానికి చేర్చారు. ఉత్సవంలో దేశవిదేశీ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


రథాన్ని లాగుతున్న భక్తులు

ఏపీజేఏసీ జిల్లా మహిళా కమిటీ చైర్‌పర్సన్‌గా స్వాతి

పుట్టపర్తి అర్బన్: జిల్లాలోని వివిధ శాఖల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగులు కలిసి ఏపీజేఏసీ జిల్లా మహిళా కమిటీని ఎంపిక చేశారు. మంగళవారం పుట్టపర్తి తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కమిటీ పదవీ కాలం మూడేళ్ల పాటు ఉంటుంది. జిల్లా చైర్ పర్సన్‌గా కొత్తచెరువు డీటీ స్వాతి ఎంపికయ్యారు. అసోసియేట్ చైర్‌పర్సన్‌గా హేమావతి హైస్కూల్ అసిస్టెంట్ మునిరత్న, కో-చైర్‌పర్సన్లుగా మడకశిర జాహ్నవి, పెనుకొండ ప్రభావతి, జిల్లా ఆరోగ్య శాఖ నుంచి పరిమళ, పుట్టపర్తి పుష్పలత, జనరల్ సెక్రెటరీగా పుట్టపర్తి ఆర్టీసీ డిపో రమాదేవి, సెక్రెటరీలుగా హిందూపురం రమాదేవి, కొత్తచెరువు ప్రశాంతి, డేటా ఆపరేటర్ మహేశ్వరి, పుట్టపర్తి సాయిలీల, ట్రెజరర్‌గా కదిరి మండలం ఆర్‌టీ టీజర్ అమరావతి ఎంపికయ్యారు. అనంతరం కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించారు.


ఎంపికైన ఏపీజేఏసీ మహిళా కమిటీ సభ్యులు

ఖాద్రీశుని సేవలో జేసీ

కదిరి టౌన్: ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామిని మంగళవారం జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, పాలక మండలి సభ్యులు ఆయనకు స్వాగతం పలికారు. శ్రీదేవి సమేత వసంత వల్లభునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ విశిష్టతను వివరించారు. తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటం అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

బత్తలపల్లి: విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జెడ్పీటీసీ కోటి సుధ సూచించారు. మంగళవారం ఆమె తన జన్మదినం సందర్భంగా మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులకు రూ.80 వేలు విలువ చేసే 400 చేతి గడియారాలు పంపిణీ చేశారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ కొడవండ్లపల్లి చంద్రశేఖర్, కోటి లిఫి, నాయకులు ఉన్నారు.


గడియారాలు అందుకున్న విద్యార్థులతో జెడ్పీటీసీ కోటి సుధ

వైభవంగా విగ్రహ ఊరేగింపు

తాడిమర్రి: స్థానిక కాశిరెడ్డి నాయన ఆశ్రమంలోని కాశిరెడ్డి నాయన ఉత్సవ విగ్రహాన్ని మంగళవారం గ్రామ వీధుల్లో వైభవంగా ఊరేగించారు. గ్రామ పెద్దలు మిషన్ రామకృష్ణారెడ్డి, మోదుగులకుంట రామకృష్ణారెడ్డి, తాతిరెడ్డి, వెంకటనారాయణరెడ్డి తదితరుల ఆధ్వర్యంలో సోమవారం నుంచి ఆశ్రమంలో జగరుతున్న సప్తాహ భాగవత పఠన కార్యక్రమం మంగళవారం ముగిసింది.

ముదిగుబ్బ: మలకవేమల క్రాస్‌లో కాశిరెడ్డి నాయన స్వామి 28వ ఆరాధన మహోత్సవ కార్యక్రమం మంగళవారం సన్న లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ ఉపేంద్ర, శంకరనారయణ రాజు, కమిటీ సభ్యులు బయపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ డైరీ ఆవిష్కరణ

ధర్మవరం అర్బన్: పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణంలో మంగళవారం యూటీఎఫ్ 2024 డైరీ, క్యాలెండర్లను డీఈఓ మీనాక్షి, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శెట్టిపి జయచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్, ఎంఈఓ-2 గోపాల్‌నాయక్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు భూతన్న, సహాధ్యక్షులు జీహెచ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అఖిల్‌కు అభినందన

పుట్టపర్తి టౌన్: ఎస్ఐ ఉద్యోగం సాధించిన అఖిల్‌కుమార్‌ను ఎస్పీ మాధవరెడ్డి అభినించారు. బత్తలపల్లి మండలం చెర్లోపల్లికి చెందిన అఖిల్ కుమార్ సైబర్ విభాగంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. ఇటీవల జరిగిన ఎస్ఐ పరీక్షల్లో సత్తా చాటి ఉద్యోగం సాధించారు. ఈ క్రమంలోనే ఎస్పీ మాధవరెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఒకే ఈతలో రెండు పెయ్యదూడలు

బత్తలపల్లి: బత్తలపల్లికి చెందిన పాడి రైతు బిల్లే తిరుపాలుకు చెందిన ఆవు ఒకే ఈతలో రెండు పెయ్యదూడలకు జన్మనిచ్చింది. ఆవుకు స్థానిక పశువైద్యశాలలో మార్చిలో సూది వేయించగా గర్భం ధరించింది. సూది వేయిస్తే 90 శాతం పెయ్య దూడలు జన్మిస్తాయని స్థానిక పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

వ్యవసాయ మోటారు అపహరణ

చెన్నేకొత్తపల్లి: ఉప్పరవాండ్ల కొట్టాల రైతు యుగంధర్ పొలంలోని వ్యవసాయ మోటారును గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తు కెళ్లినట్లు బాధితుడు తెలిపాడు. బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రీధర్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు.

షామీర్‌కు సమైక్యతా అవార్డు

పుట్టపర్తి టౌన్: ఖద్మత్ -ఎ-ఖల్క్- చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు, పుట్టపర్తికి చెందిన షామీర్ జాతీయ సమైక్యతా అవార్డు అందుకున్నారు. మంగళవారం పెనుకొండ దర్గా వద్ద కార్యక్రమం నిర్వహించారు. పీఠాధిపతి తాజ్‌బాబా అవార్డు అందజేశారు.

శ్మశాన వాటికలకు హద్దులు చూపాలి

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి రెవెన్యూ డివిజన్‌లో ప్రభుత్వం గుర్తించిన శ్మశాన వాటికలకు హద్దులు చూపాలని ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఆర్డీఓ భాగ్యరేఖను కోరారు. మంగళవారం పుట్టపర్తి ఆర్డీఓ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. డీఎస్ఓ షేక్ జిలాని ఉన్నారు.


HAPPY BIRTHDAY
MG
REDDY
గౌ॥ ఎం.జి.రెడ్డి గారు
పారిశ్రామిక వేత్త, వై.యస్.ఆర్.సీ.పీ. నాయకులు, కదిరి నియోజకవర్గం
మా మామగారు గౌ॥ ఎం.జి.రెడ్డి గారు
నేడు జన్మదిన వేడుకులు జరుపుకొంటున్న సందర్భంగా వారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
భవిష్యత్తులో మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని
కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని మనసారా కోరుకుంటూ...
సి.ఎం.సోమశేఖర్ రెడ్డి
కనసానివారిపల్లి గ్రామం, కదిరి నియోజకవర్గం